# భగీరథ పైపులైన్ లీకేజీ



మేడ్చల్-కిష్టాపూర్ దారిలో రోడ్డుపై మిషన్ భగీరథ నీటి లీకేజీతో ఏర్పడిన గుంత

- రెండేండ్లు అయినా మరమ్మతులు కరువు
- వృథాగా పోతున్న తాగునీరు
- అయినా పట్టించుకోని అధికారులు
- గతంలో తూతూమంత్రంగా మరమ్మతులు

మేడ్చల్, ఫిబ్రవరి 20 : గత ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి తడారిన మేడ్చల్ గొంతును గోదావరి నీళ్లతో తడిపింది. నిండు ఎండా కాలంలో సైతం ఒక తాగునీటి కోసం బిందె పట్టుకొని బయట నుంచి తెచ్చుకోవాల్సిన పరిస్థితి లేకుండా చేసింది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మిషన్ భగీరథ పథకం నిర్వహణలో ఘోరంగా విఫలమైందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పట్టణంలో పైపులైన్ లీకేజీలతో తాగునీరు వృథాగా పోతున్నది మేడ్చల్-కిష్టాపూర్ దారి నుంచి వెళ్తున్న మెయిన్ పైపులైన్ లీకేజీలు ఏర్పడి దాదాపు రెండేళ్లవుతున్నా మరమ్మతుకు నోచుకోవడం లేదు. గతేడాది మే 27న 'నమస్తే తెలంగాణ' లో మిషన్ భగీరథ పైపులైన్ నుంచి నీరు లీకేజీ అవుతున్న విషయాన్ని 'మిషన్ భగీరథ పైపులైన్‌కు లీకేజీ' ఏడాదిగా వృథాగా పోతున్న నీరు, పట్టించుకోని అధికారులు' శీర్షికన ప్రచురించడంతో స్పందించిన మిషన్ భగీరథ డీఈఈ మహేందర్, ఏఈ వసుధ మరమ్మతులు చేపట్టారు. జేసీబీతో రోడ్డును తవ్వి పైపులైన్‌కు మరమ్మతులు చేశారు. అయితే కొద్ది రోజులకే పరిస్థితి యథావిధిగా మారింది. లీకేజీ ప్రారంభమైంది. ఈ సారి నీటి లీకేజీతో రోడ్డు మరింత ధ్వంసమైంది. నిరంతరాయంగా నీళ్ల లీకేజీ కావడంతో పెద్ద గుంత ఏర్పడింది. ఒక వైపు నీళ్ల లీకేజీ, మరో వైపు గుంతనడి రోడ్డుపై పడటం ప్రమాదకరంగా మారింది. ఈ గుంతతో పడి ద్విచక్రవాహనదారులు పడి క్షతగాత్రులు అయ్యారు. స్థానికులు ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందించ లేదు.

**మరమ్మతు చేయిస్తాం: కమిషనర్**

మేడ్చల్-కిష్టాపూర్ దారిలో ఉన్న మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీ విషయమైన కమిషనర్ నాగిరెడ్డిని వివరణ కోరగా గతంలో పైపులైన్‌కు మరమ్మతులు జరిగాయి. కానీ పూర్తిగా బాగు కాలేదు. మిషన్ భగీరథ అధికారులు దృష్టికి తీసుకెళ్తామని, మున్సిపాలిటీ ద్వారా మరమ్మతు చేయిస్తామన్నారు.

## రంజాన్‌కు ఏర్పాట్లు చేస్తాం



సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రాజుకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

**మల్కాజిగిరి ఫిబ్రవరి 20 :** రంజాన్ పండుగకు భక్తులకు ఇబ్బందులు కలకుండా ఏర్పాట్లు చేస్తామని మల్కాజిగిరి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రాజు అన్నారు. గురువారం సర్కిల్ కార్యాలయంలో రంజాన్ పండుగకు మసీదుల వద్ద ముస్లింలు ప్రార్థనల చేయడానికి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డీసీ రాజు మాట్లాడుతూమల్కాజిగిరిలోని 39 మసీద్, ఈద్గాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, మస్జిద్ కమిటీ నాయకులు ఇబ్రహీం, ఉస్మాన్, వంశీ ముదిరాజ్, నవాబ్, సజ్జాద్,అహత్, అర్షాద్, మదన్, మహమ్మద్నజీర్, మహమ్మద్ అహ్మద్‌పాల్గొన్నారు.

## సేవాలాల్ మహారాజ్ ఆశయ సాధనకు కృషి చేయాలి



సేవాలాల్ మహారాజ్ జయంతి కార్యక్రమానికి తరలివెళుతున్న నాయకులు

**చర్లపల్లి, ఫిబ్రవరి 20:** సేవాలాల్ మహారాజ్ ఆశయ సాధన కోసం అన్ని వర్గాల ప్రజలు కృషి చేయాలని సేవాలాల్ మహారాజ్ సంక్షేమ సంఘం జిల్లా నాయకుడు, బీజేపీ మేడ్చల్ జిల్లా కౌన్సిల్ సభ్యుడు ఇస్లావత్ హరినాయక్ పేర్కొన్నారు. బంజారాల ఆరాధ్య దైవం సద్గురు శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా రవీంద్రభారతిలో నిర్వహించే కార్యక్రమానికి వారు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ మహారాజ్ సంక్షేమ సంఘం నాయకులు ధీరావత్ శ్రీనివాస్‌నాయక్, భాగ్యనగర్ కాలనీ అధ్యక్షుడు కిషన్‌నాయక్, మాజీ సర్పంచ్ లాచ్చానాయక్, హచ్చునాయక్, దశరథ్‌నాయక్, లౌడియా, సురేశ్, హరియానాయక్, నర్సింహ్మలతో పాటు పెద్ద సంఖ్యలో గిరిజన, బంజారా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డస్ట్‌బిన్లు చోరీ

**రామంతపూర్,/ఉప్పల్, ఫిబ్రవరి 20 :** ఉప్పల్ మున్సిపల్ సర్కిల్ పరిధిలోని ఉప్పల్ మెయిన్ రోడ్, హబ్సిగూడ మెయిన్ రోడ్, రామంతాపూర్ మెయిన్ రోడ్ లోగతంలో ఏర్పాటు చేసిన డస్ట్ బిన్లు గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారని మున్సిపల్ అధికారులు ఉప్పల్ పోలీసులకు గురువారం ఫిర్యాదు చేశారు. ఫీల్డ్ తనిఖీలు చేయగా దొంగతనం జరిగినట్లు గుర్తించారు. ఈ మేరకు చోరీ చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఉప్పల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## విద్యార్థులు స్కిల్ డెవలప్‌మెంట్‌పై దృష్టి పెట్టాలి

**పోచారం,ఫిబ్రవరి20:** విద్యార్థులు స్కిల్ డెవలప్‌మెంట్‌పై దృష్టి పెట్టాలని బీబీనగర్‌లోని కిడ్స్ కింగ్‌డమ్ గ్రామర్ హైస్కూల్ కరస్పాండెంట్ కొండవీటి మధుసూధన్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ చౌదరిగూడలోని నల్ల నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో జరుగుతన్న టెక్ సంప్రతి ఫార్మా 2కే25 రెండో రోజు గురువారం జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రెసిడెంట్ నల్ల ప్రశాంత్ రెడ్డి,డైరెక్టర్ సీవీకృష్ణారెడ్డి,కార్యక్రమ కన్వీనర్ డాక్టర్ జనార్ధన్‌రెడ్డి,ప్లేస్‌మెంట్ కన్వీనర్ శ్రీకాంత్,డీన్‌లు,అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.అనంతరం రెండు రోజుల కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థి బృందాలకు ముఖ్య అతిథి మధుసూదన్ రెడ్డి బహుమతులు,అందజేశారు.




కార్యక్రమం ముగింపు సందర్భంగా ముఖ్య అతిథిని శాలువా కప్పి సన్మానిస్తున్న కళాశాల యాజమాన్యం.

## ఉద్యమకారుల హామీలు నెరవేర్చాలి

**జవహర్‌నగర్, ఫిబ్రవరి 20:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14నెలలు గడుస్తున్నా ఉద్యమకారుల హామీలపై ఊసేఎత్తడం లేదని, వెంటనే హామీలు అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు జవహర్‌నగర్ కార్పొరేషన్ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు పిన్నోజు సుధాకర్ చారి ఆధ్వర్యంలో ఉద్యమకారులు హామీలు నెరవేర్చాలని కోరుతూ గురువారం సీఎం రేవంత్‌రెడ్డికి పోస్టుకార్డు ఉద్యమ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సుధాకర్‌చారి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకాలకు 250గజాల ఇంటిస్థలంతో పాటు నాలుగు గదుల ఇల్లు నిర్మించి అందజేయాలని పేర్కొన్నారు. ఉద్యమంలో పనిచేసి లబ్ధిపొందని వారికి తెలంగాణ సంస్కృతి సారథిలో వివిధ శాఖల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు చేయాలని కోరుతూ సీఎం రేవంత్‌రెడ్డికి పోస్టుకార్డులు రాసి పోస్టుడబ్బాలో ఉత్తరాలు రాసి వేశారు. ఈ కార్యక్రమంలో ఆనందాస్ ప్రకాష్, కూటికంటి వెంకటేష్, కుమ్మరి నర్సింహ, సత్యనారాయణ, ఆకుల నర్సయ్య, పాము భాస్కర్, పరుశురాం, ఎల్లస్వామి, సోమయ్య,మహేశ్, కాసీం, చంద్రశేఖర్, నర్సింహా యాదవ్, కృష్ణయాదవ్, నరేష్‌యాదవ్, రమేష్‌చారి, పుష్ప,మహేశ్వరి, మల్లమ్మ పాల్గొన్నారు.



సీఎం రేవంత్‌రెడ్డికి పోస్టుకార్డులను పంపుతున్న ఉద్యమకారులు

## సీఎంఆర్‌ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలి



మల్లాపూర్: కార్పొరేటర్ ప్రభుదాస్‌తో కలిసి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**నేరేడ్‌మెట్:** సీఎం సహాయనిధినిప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. గౌతమ్‌నగర్ డివిజన్ యాదవనగర్‌కు చెందిన పి.రవి తేజకు మంజూరైన లక్ష రూపాయల సీఎం సహాయనిధి చెక్కును గురువారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి,కార్పొరేటర్ మేకల సునీతారాము యాదవ్ తో కలిసి అందజేశారు .ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీష్‌గౌడ్ నాయకులు పాల్గొన్నారు.

**సీఎంసహాయ నిధి చెక్కు అందజేత**

**మల్లాపూర్ :** మీర్‌పేట హెచ్‌బీకాలనీ డివిజన్‌కు చెందిన షణ్ముక్ అనారోగ్యంతో బాధపడుతూ దవాఖానలో చికిత్స పొందాడు. అనంతరం ఆయన సీఎఆర్‌ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా షణ్ముక్‌కు రూ.రెండు లక్షలు మంజూరు కాగా గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆ చెక్కును కార్పొరేటర్ ప్రభుదాసుతో కలిసి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి షణ్ముకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, కిశోర్, మహేశ్‌గౌడ్, నిరంజన్ చారి, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.



నేరేడ్‌మెట్: చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

## గురుకుల్ అభివృద్ధికి సమష్టి పోరాటానికి సిద్ధం

**ఘట్ కేసర్, ఫిబ్రవరి 20:** గురుకుల్ విద్యాలయ అభివృద్ధి అందరి సమస్యగా భావించి అఖిలపక్ష పార్టీలు సమిష్టి పోరాటానికి సిద్ధం కావాలని ఘట్ కేసర్ మాజీ సర్పంచ్ యాదగిరి యాదవ్ కోరారు. ఘట్‌కేసర్ పట్టణంలో మాజీ సర్పంచ్‌యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో గురుకుల్ విద్యాలయ అభివృద్ధిపై అఖిలపక్ష పార్టీల సమావేశం గురువారం జరిగింది. ఈ సమావేశంలో బీఆర్‌ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు బండారు శ్రీనివాస్ గౌడ్, సీపీఐ అధ్యక్షుడు జయచంద్ర, సీపీఎం జిల్లా నాయకులు చింతల యాదయ్య, కాంగ్రెస్ అధ్యక్షుడు మామిండ్ల ముత్యాలు యాదవ్, బీజేపీ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి టీడీపీ అధ్యక్షుడు వేముల సంజీవ గౌడ్‌లు పాల్గొని గురుకుల్ విద్యాలయ అభివృద్ధే లక్ష్యంగా ప్రతి ఒక్కరం సమిష్టిగా కృషి చేయాలని తీర్మానించారు. పట్టణవాసులతో పాటు పూర్వ విద్యార్థులు అందరూ సమిష్టి కృషిచేసి పూర్వవైభావాన్ని తీసుకువచ్చేలా పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ప్రభుత్వం దిగిరాకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేసి గురుకుల్ విద్యాలయాన్ని అభివృద్ధి పథం వైపు నడిపించాలన్నారు. ఈ సమావేశంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అఖిలపక్ష పార్టీల సమావేశంలో మాట్లాడుతున్న యాదగిరి యాదవ్

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**బోడుప్పల్, ఫిబ్రవరి 20:** బోడుప్పల్ నగరపాలక సంస్థ పరిధిలోని ఇందిరానగర్, ఆర్‌ఎన్‌ఎస్ వివేకానంద నగర్ 33 బై 11 కేవీ సబ్ స్టేషన్ల ఫీడర్ల పరిధిలో శుక్రవారం మణికంఠ నగర్ వివేకానంద నగర్ శ్రీ లక్ష్మీ నగర్ కాలనీ, లెక్చరర్స్ కాలనీ, ఎన్ఐఎన్ కాలనీ ఐపీసీటీ కాలనీ, భీమ్ రెడ్డి కాలనీ, అశోక్ నగర్, గ్రీన్ సిటీ కాలనీ, అనగాపురి కాలనీలో మధ్యాహ్నం 12 నుంచి 1:00 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయబడుతుందని ఏఈ వేణుగోపాల్ తెలిపారు.

**ఉప్పల్:**హబ్సిగూడ పరిధిలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు హబ్సిగూడ ఏఈ గణేశ్‌తెలిపారు. ఐఐసీటీ ఫీడర్ పరిధిలోని హరిజన బస్తీ, పీఅండ్‌టీ కాలనీ, కాకతీయనగర్ పార్క్ ప్రాంతాల్లో ఉదయం 11 నుంచి 11:30 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

## రేపు కీసరగుట్టలో తైబజార్ వేలం

**కీసర:** ఈనెల 22న కీసరగుట్టలో తైబజార్ వేలం పాటను నిర్వహిస్తున్నట్లు దమ్మాయిగూడ మున్సిపల్ కమీషనర్ నాగమణి తెలిపారు. 22న తేదీ ఉదయం 10.30గంటలకు స్థానిక ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌజ్ వద్ద వేలం పాట నిర్వహిస్తామని, దరఖాస్తు రుసుం రూ. 1,000 కీసరవాణి క్యాంపు ఆఫీసు, లేదా నేరుగా ఈనెల 22వ తేదీన ఉదయం 8గంటల నుంచి 10గంటల వరకు మున్సిపల్ సిబ్బందికి ఫీజు చెల్లించి దరఖాస్తు ఫారంను పొందాలన్నారు. వేలం పాటలో పాల్గొనే వారు రూ.51వేల డ్రాఫ్ట్, లేదా నగదు చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని సూచించారు. దాంతో పాటు వాహనాల పార్కింగ్ టెండర్ ఆన్‌లైన్ టెండర్ వేయుటకు ఈనెల 21వ తేదీ ఆఖరు తేదీ అని కమిషనర్ ప్రకటించారు.

## 24 నుంచి కీసరలో క్రీడోత్సవాలు

**కీసర, ఫిబ్రవరి 20:** కీసరగుట్ట బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఈనెల 24వ తేదీ నుంచి గ్రామీణ క్రీడోత్సవాలను జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాల్లోని విద్యార్థిని,విద్యార్థులకు ఈనెల 24, 25 కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్ క్రీడలను నిర్వహించనున్నారు. యూత్ సంఘాలకు ఈనెల 28వ తేదీ, మార్చి 1వ తేదీన నిర్వహించనున్నారు. ఈ క్రీడల రిజిస్ట్రేషన్ కోసం ఈనెల 23వ తేదీలోగా చేసుకోవాలని, వివరాలకు వెంకటేశ్ సెల్‌ఫోన్ నెంబర్ 8106252751 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు. ఈ క్రీడల ముగింపు వేడుకలు వచ్చే నెల మార్చి 1వ తేదీన కీసరగుట్టలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహిస్తామన్నారు.

## పీర్జాదిగూడ ప్రత్యేక అధికారిగా సత్యనారాయణ

**పీర్జాదిగూడ:** పీర్జాదిగూడ కార్పొరేషన్ ప్రత్యేక అధికారిగా జీహెచ్‌ఎంసీ అడిషనల్ కమిషనర్‌గా పనిచేస్తున్న కే.సత్యనారాయణను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు గురువారం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ త్రిలేశ్వరరావు అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## 24న జాబ్ మేళా

**శామీర్‌పేట, ఫిబ్రవరి 20:** జాబ్ మేళాను నిరుద్యోగ యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలని మూడుచింతలపల్లి ఎంపీడీవో గీతారెడ్డి కోరారు. ఈ మేరకు గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని నిరుద్యోగ యువతీయువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా కలెక్టర్, డీఆర్డీవో ఆదేశాల మేరకు ఈ నెల 24న మూడుచింతలపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉదయం 10:30 గంటలకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ జాబ్ మేళాలో ప్రముఖ ప్రైవేటు కంపెనీలో వివిధ ఉద్యోగ అవకాశాలను కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. జాబ్ మేళాకు విచ్చేసి యువతి, యువకులు 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ, ఎంబీపీ ఉత్తీర్ణత సాధించి 18 నుంచి 30 సంవత్సరాల మధ్య వయస్సు ఉండాలన్నారు. పూర్తి వివరాల కోసం 8281739511 నెంబర్ను సంప్రదించాలని కోరారు.

## విద్యార్థిని కుటుంబానికి న్యాయం చేయాలి



ఆందోళనలో పోలీసులతో వాగ్వాదానికి దిగిన అఖిల తల్లి కమల

**మేడ్చల్, ఫిబ్రవరి 20 :** ఫీజు చెల్లించాలని వేధించడంతో ఆత్మహత్య చేసుకున్న చైతన్య స్కూల్ విద్యార్థిఅఖిల కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల పక్షం నాయకులు గురువారం తల్లిదండ్రులు కమల, వెంకటేశ్వర్లు దంపతులతో కలిసి పాఠశాల ఎదుట ఆందోళనకు దిగారు. బుధవారం నాయకులు ఆందోళన చేయడంతో పాఠశాలను మూసివేసి, గురువారం యాజమాన్యాన్ని పిలిపిస్తామని చెప్పి, పంపించారు. గురువారం పాఠశాలకు వెళ్లిన నాయకులు సోమవారం న్యాయం చేసే విషయమై మాట్లాడుదామని చెప్పడంతో భగ్గుమన్న వారు పాఠశాల ఎదుట ఆందోళనకు దిగారు. టెంట్ వేసుకొని, విద్యార్థిని కుటుంబానికి న్యాయం జరిగే వరకు ఆందోళన విరమించేది లేదని కూర్చొన్నారు. తమ కూతురు మృతికి న్యాయం చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ విష యం తెలుసుకున్న సీఐ సత్యనారాయణ, ఎస్సైలు ఆందోళనకారుల వద్దకు వెళ్లి ఆందోళన విరమించాలని కోరారు. కానీ ఆందోళనకారులు వినకుండా ఆందోళన కొనసాగించారు.

## దోమల నివారణకు చర్యలు తీసుకుంటున్నం



చిన్న రాయుడు చెరువులో లావా సైడ్ ఆయిల్ బాల్స్ వదులుతున్న కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి.

**మల్కాజిగిరి,ఫిబ్రవరి 20:** దోమల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం ఆనందరావు నగర్‌కాలనీలో అధికారులతో పర్యటించి కాలనీ వాసుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజ్ సమస్యను పరిష్కరించాలని అధికారులను కోరారు. చినరాయుని చెరువులో యంటమాలజిస్ట్ ఏఈ అనిల్ కుమార్‌తో కలిసి మస్కిటో లావా సైడ్ ఆయిల్ బాల్స్‌ను వేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దోమల నివారణకు కాలనీల్లో ఫాగింగ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ ప్రశాంతి, ఏఈ వరుణ్, జలమండలి మేనేజర్ కృష్ణమాచారి, శేఖర్, రాజు, రామారావు, కాలనీ ప్రెసిడెంట్ డాక్టర్ హరిబాబు, వాసు, శ్రీశైలం, శర్మ ,అంజేష్, ఆనంద్, ప్రకాష్, రేవతి, నాయకులు యాదగిరి గౌడ్, ప్రేమ్ కుమార్ అరుణ్, సాజిద్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమి కబ్జా కాకుండా చూడాలి

**ఘట్‌కేసర్/పోచారం,ఫిబ్రవరి20:** పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడలోని ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురికాకుండా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని మాజీ కౌన్సిలర్ బాలగోని వెంకటేశ్ గౌడ్ కోరారు. గురువారం ఆయన ఘట్‌కేసర్ డిప్యూటీ తహసీల్దార్ రాజేందర్‌కు వినతి పత్రం అందజేశారు. అన్నోజిగూ డలోని సర్వే నంబర్ 14లో వికలాంగులకు కేటాయించిన స్థలం కొన్ని రోజులుగా ఆక్రమణకు గురవుతుందని వెంకటేశ్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాధులో వివరించారు.వికలాంగులకు కేటాయించిన 5 ఎకరాల 21 గుంటల స్థలం చుట్టూ సర్వే నిర్వహించి హద్దు రాళ్ళను ఏర్పాటు చేసి ప్రభుత్వ భూమిని కాపాడాలని వెంకటేశ్ గౌడ్ అధికారులను కోరారు.



రెవెన్యూ అధికారికి ఫిర్యాదు చేస్తున్న మాజీ కౌన్సిలర్ వెంకటేశ్ గౌడ్

## పన్నులు సకాలంలో చెల్లించాలి



సర్కిల్ కార్యాలయంలో పన్నుల వసూళ్లపై సిబ్బందికి సూచనలు ఇస్తున్న డీసీ రాజు

**మల్కాజిగిరి, ఫిబ్రవరి 20:** ఇండ్ల యజమానులు,షాప్ యజమానులు పన్నులను సకాలంలో చెల్లించాలని మల్కాజిగిరి సర్కిల్ డీసీ రాజు సూచించారు. గురువారం సర్కిల్ కార్యాలయంలో ఆస్తి పన్ను వసూళ్లు ఆస్తి పన్ను పరిష్కార వేదిక విషయమై సమావేశం డీసీ సమావేశం నిర్వహించారు. డీసీ రాజు మాట్లాడుతూ సర్కిల్ పరిధిలోని ఆస్తి పన్ను చెల్లింపుదారులకు ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించుటకు గాను 'పరిష్కార వేదిక' నిర్వహిస్తున్నామని అన్నారు. సర్కిల్ కార్యాలయంలో శనివారం ఉదయం 10:00 నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు సమస్యలను పరిష్కరిస్తారని అన్నారు. మార్చి నెల ప్రతి శనివారం స్పెషల్ కౌంటర్లు ఉంటాయని, సమస్యలు పరిష్కరించుకుని పన్నులు చెల్లించాలని అన్నారు. గృహ, వాణిజ్య వినియోగదారులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## వివిధ కోర్సుల పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్ష తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెస్సీ ఆడియాలజీ, ఎమ్మెస్సీ స్పీచ్ లాంగ్వేజ్ పాథాలజీ కోర్సుల మొదటి మూడో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలను వచ్చే నెల 11వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్సైట్ లో చూసుకోవాలని సూచించారు.

## ఇద్దరు అదృశ్యం




సమల్‌రాజు(ఫైల్)

**జవహర్‌నగర్, ఫిబ్రవరి 20:** ఓ బాలుడు అదృశ్యమయ్యాడు. ఈఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధి బాలాజీనగర్‌లో చోటుచేసుకుంది. ఎస్‌హెచ్‌వో సైదయ్య కథనం ప్రకారం... కార్పొరేషన్ పరిధి భజరంగ్‌నగర్‌కాలనీలో అకుల రూతమ్మ కుటుంబసభ్యులతో కలిసి నివసిస్తున్నారు. ఆమె కుమారుడు సమల్‌రాజు (14) స్థానిక ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. గత నెల18న సమల్‌రాజు స్నేహితుడి ఇంటికి వెలుతున్నానని చెప్పి ఇంట్లో ఉన్న రూ.7వేలను తీసుకుని సెల్‌ఫోన్ కొంటానని చెప్పి బయలుదేరి వెళ్లి ఇప్పటివరకు తిరిగిరాలేదు. దీంతో బాలుడి ఆచూకీ కోసం వెతికినా సమాచారం లభించలేదు. తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

**దుకాణానికి వెళ్లి..**

వ్యక్తి అదృశ్యమయ్యాడు. ఈ సంఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధి బాలాజీనగర్‌లో చోటుచేసుకుంది. ఎస్‌హెచ్‌వో సైదయ్య కథనం ప్రకారం ... కార్పొరేషన్ పరిధి శ్రీరామ్ నగర్‌కాలనీలోబొమ్మెడాల జయలక్ష్మి, భర్త భాస్కర్, కుటుంబసభ్యులతో కలిసి నివసిస్తున్నారు. కొం త కాలంగా భాస్కర్ (50) బ్రెయిన్ స్ట్రోక్‌తో బాధపడుతూ ఇంటి వద్దే ఉంటున్నా డు. ఈనెల 20న సమీపంలోని దుకాణానికి వెలుతున్నానని చెప్పి బయటకు వెళ్లి ఇంత వరకు తిరిగి రాలేదు. దీంతో భాస్కర్ ఆచూకీ కోసం వెతికినా సమాచారం లభించలేదు. ఈ మేరకు కుటుంబసభ్యులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



భాస్కర్(ఫైల్)

## ఎంబీఏ కోర్సుల పరీక్ష ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంబీఏ కోర్సుల పరీక్ష ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంబీఏ (ఈవినింగ్), ఎంబీఏ (టెక్నాలజీ మేనేజ్మెంట్-ఈవినింగ్) కోర్సుల మూడో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్ష ఫీజును ఈనెల 27వ తేదీ లోగా సంబంధిత కళాశాలలో చెల్లించాలని చెప్పారు. రూ. 300 అపరాధ రుసుముతో వచ్చేనెల 3వ తేదీ వరకు చెల్లించవచ్చున్నారు. ఈ పరీక్షలను వచ్చే నెలలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని తెలిపారు.

## ఎంసీఏ పరీక్ష ఫీజు స్వీకరణ గడువు పొడిగింపు

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీలోని ఎంసీఏ పరీక్ష ఫీజు స్వీకరణ గడువును పొడిగించినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంసీఏ మొదటి, మూడో సెమిస్టర్ మెయిన్, అన్ని సెమిస్టర్ల బ్యాక్లాగ్ పరీక్ష ఫీజును ఎలాంటి అపరాధ రుసుము లేకుండా ఈనెల 21వ తేదీ వరకు సంబంధిత కళాశాలలో చెల్లించవచ్చని చెప్పారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్సైట్లో చూసుకోవచ్చని సూచించారు.

## దూరవిద్య డిగ్రీ కోర్సుల ఫలితాల రీవాల్యుయేషన్

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ దూరవిద్య కేంద్రమైన ప్రొఫెసర్ జి. రాంరెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ (పీజీఆర్ఆర్సీడీఈ) ద్వారా అందించే అన్ని డిగ్రీ కోర్సుల పరీక్ష ఫలితాల రీవాల్యుయేషన్ దరఖాస్తుల స్వీకరణ గడువును పొడగించినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఏ, బీకామ్, బీబీఏ కోర్సుల సప్లమెంటరీ పరీక్ష ఫలితాల రివాల్యుయేషన్కు ఒక్కో పేపర్కు రూ.500 చొప్పున చెల్లించి ఈ నెల 21వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. రూ.200 అపరాధ రుసుముతో 23వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. జవాబు పత్రం నకలు పొందేందుకు ఒక్కో పేపర్ కు రూ.1000 చొప్పన చెల్లించి ఈ నెల 23వ తేదీలోగా తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్సైట్లో చూసుకోవచ్చని సూచించారు.

## ఉచితంగా క్యాన్సర్ పరీక్షలు

**దుండిగల్:** మహిళలకు ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడం అభినందనీయమని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ నాయకుడు, మాజీ కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ అన్నారు. గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్, ఏఐజీ హాస్పిటల్స్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ మొబైల్ క్యాంపును ఆయన ప్రారంభించారు.

**PUBLIC NOTICE**

Under the instructions of my clients I am issuing this public notice that my clients intending to purchase All that the Collapsed House bearing No. 5-70/9/356, land admeasuring 216 Sq.Yards or 180.57 Sq.Meters in Sy.No. 15 and 16, situated at "CHETANA HOUSING COLONY", Jonnabanda, Old Alwal, Alwal Municipality, Malkajgiri Mandal, Medchal-Malkajgiri District, bounded by: NORTH: 30 Feet wide Road, SOUTH: House on Plot No. 357, EAST: 25 Feet wide Road and WEST: House on Plot No. 373, for which my clients entered in to an agreement of sale with its owner Smt. Palaparthi Lakshmi Kameshwari, W/o. Palaparthi Krishna Murthy, Aged about 70 years, Occ: Household, R/o. H.No. 20-74/5/G-102, Near Water Tank, Goutham Nagar, Malkajgiri, Medchal-Malkajgiri District-500 047 and my client paid valuable advance sale consideration to her.

If any person or persons having claim, right, title, interest or charge over the above said property or objection in respect of the above transaction should lodge their objection before the undersigned with all the original documents within 3 days from the date of this publication. Otherwise my clients will proceed with the sale transaction and claim or claims, objections of whatsoever nature will not be entertained thereafter and the right if any belonging to the third parties will be deemed to have been waived in my clients favour.

**(T. SHIVA KUMAR), Advocate**
Flat No. 105, 2nd Floor, Shiva Ganesh Nilayam, Near Medchal Court Complex, Medchal Municipality, Medchal-Malkajgiri District-501 401,
**Phone: 9346444426**